దమ్మున్న నాయకుడు జగన్

- ప్రతీ కుటుంబానికి మేలు చేసిన ప్రభుత్వమిది..
- హామీలు నెరవేర్చి ప్రజల్లోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ
- 14 ఏళ్ల పాలనలో చేసిందేమీ లేక సీఎం జగన్‌పై టీడీపీ దుష్ప్రచారం
- మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్
- 70, 66 వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



70వ వార్డులో అవ్వను ఓటు అభ్యర్థిస్తున్న అమర్‌నాథ్



చిరు వ్యాపారికి కరపత్రం అందిస్తూ..



70వ వార్డులో వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్ ప్రచార ర్యాలీ

గాజువాక : తన పాలనలో మేలు జరిగిందని భావిస్తేనే తనకు ఓటు వేయాలని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని మంత్రి, వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 70వ వార్డులోని టీవీఎస్ కాలనీ, ఎల్వీ నగర్, శ్రామిక నగర్, కుంచుమాంబ కాలనీల్లో ఆయన మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలను అందజేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అపార్ట్‌మెంట్‌వాసులను, కాలనీలలోని ముఖ్య నాయకులను కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. ఆయా ప్రాంతాల్లోని సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జనం హృదయాల్లో ఉన్నది జగనన్నే..

జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతున్నారన్నారు. చంద్రబాబుకు 14 ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో ఎన్నికల ప్రచారంలో చెప్పుకోవడానికి ఏమీ లేకుండా పోయిందన్నారు. చంద్రబాబుకు తాను చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేక జగన్ మోహన్‌రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు చంద్రబాబును ఎప్పుడో పక్కన పెట్టేశారని, జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరే జన హృదయాల్లో ఉన్నారని అన్నారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి చందు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, నాయకులు శ్రీనివాస్, ప్రమీల, పాలఘాట్ కృష్ణ, గోసల మోహన కృష్ణ, కొణతాల రాము, సిరసపల్లి శ్రీనివాస్, కారి గోవిందరావు, తుంపాల రాజ్యవరలక్ష్మి, కంచర్ల శ్రీదేవి, మొల్లి చిన్న, కనకమ్మ, రాములమ్మ, వాసంతి, లక్ష్మి, కల్యాణి, నాని, దొరబాబు, ఖాన్, అచ్చిబాబు, భూషణ్ నాయుడు, గోపి, చందక గోపి, కె.ఎస్.నాయుడు, దేవకి, పల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటేస్తే ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు

గాజువాక : రాష్ట్రంలోని ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు పొంచి ఉందని వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో అజీమాబాద్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలను పంచుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లను తొలగించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ రిజర్వేషన్‌ను యథాతథంగా కొనసాగించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పట్టుదలగా ఉన్నారన్నారు.



66వ వార్డులో అమర్‌నాథ్‌కు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ



66వ వార్డులో వృద్ధురాలిని ఆత్మీయంగా పలకరిస్తున్న అమర్‌నాథ్

ఆయన అధికారంలోకి వస్తే మన రాష్ట్రంలో నాలుగు శాతం రిజర్వేషన్‌ను కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు జగన్ మోహన్‌రెడ్డి చేసిన మేలు గతంలో పని చేసిన ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. బీజేపీతో చేతులు కలిపిన టీడీపీ ముస్లింలను ఓటు అడిగే హక్కు కోల్పోయిందని పేర్కొన్నారు. వారు అధికారంలోకి వస్తే ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్‌ను కాపాడగలరా అని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు ప్రచారానికి వచ్చినప్పుడు ముస్లిం రిజర్వేషన్‌పై వారిని నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్.ఎం.డి.గౌస్, నాయకులు జగన్నాథం, పెదిరెడ్ల ఈశ్వరరావు, షౌకత్ అలీ, షఫీ, సాహిద్, మోతి, జోగా సత్యనారాయణ, కరణం వేణు, ధనాల ఉమ, తిప్పల స్వాతిరెడ్డి, విమలా థామస్, సంతోషి లక్ష్మి, షమీమా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

స్టీల్‌ప్లాంట్ కోక్‌ఓవెన్స్ ఉద్యోగులకు ఘన వీడ్కోలు



ఉద్యోగులను సత్కరిస్తున్న విభాగాధిపతి, కార్మిక నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కోక్‌ఓవెన్స్ విభాగానికి చెందిన 10మంది ఉద్యోగుల పదవీ విరమణ సందర్భంగా వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. విభాగం క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో కోక్‌ఓవెన్స్ విభాగాధిపతి ఎం.వి.ఎస్. దుర్గాప్రసాద్ వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఆర్ డీజీఎం డాక్టర్ రాధిక, వివిధ కార్మిక సంఘాల నాయకులు కొమ్ము ప్రసాదరావు, గోపాలరావు, టి.కనకరాజు, కె.ఆనందకుమార్, టి.వి.కె.రాజు, ఉన్నతాధికారులు ఎస్.కె.రౌత్, వై.వి.ఆర్.శ్రీనివాసరావు, జి.బి.శ్రీనివాసరావు, వెంకటేశన్, గుప్తా, బి.ఎస్.ఆర్.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న కొలిపాక అప్పారావు

అగనంపూడి: దువ్వాడ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు దువ్వాడ రైల్వేస్టేషన్ కన్సల్టెన్సీ కమిటీ సభ్యుడు కొలిపాక అప్పారావు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపం అధికం అవుతున్న నేపథ్యంలో ప్రయాణికులు రైల్వేస్టేషన్‌లో ఇబ్బందులు పడుతుండడం గ్రహించి రెండొందల మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో దువ్వాడ రైల్వేస్టేషన్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసరావు, నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, అంగులూరు ఈశ్వరరావు, విందుల వరహాలు, నాగభూషణం పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ వార్షిక శిక్షణ క్యాలెండర్ విడుదల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఎండీ భట్, డైరెక్టర్లు, ఉన్నతాధికారులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ 2024–25 వార్షిక శిక్షణ క్యాలెండర్‌ను సీఎండీ అతుల్ భట్ విడుదల చేశారు. లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎల్‌డీసీ)లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు, స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు ఎల్‌డీసీ అవసరమైన శిక్షణ అందిస్తోందన్నారు. విభాగం జీఎం ఎస్.భాను శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్) ఎస్.సి.పాండే, స్వతంత్ర డైరెక్టర్లు ఎస్.కె.హీరాణి, ఘనశ్యామ్ సింగ్, సీజీఎంలు జి.గాంధీ, ఎ.కె.సోట్టీ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో కార్మిక కుటుంబాలకు భరోసా కరవు

కూర్మన్నపాలెం: దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మిక కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం భరోసా లేకుండా చేస్తోందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే దీక్షల్లో 1174వ రోజు, మంగళవారం సంస్థలోని పలు విభాగాల కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఉక్కు ప్రైవేటీకరణ అంశాన్ని వెనక్కి తీసుకోవాలని, పరిశ్రమను ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. పోరాట కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో నాయీబ్రాహ్మణులకు మేలు



గుడివాడ అమర్‌నాథ్‌ను సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణ సేవాసంఘం ప్రతినిధులు



ఆత్మీయ సమావేశానికి హాజరైన నాయీబ్రాహ్మణ కుటుంబ సభ్యులు

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు ఎంతో మేలు జరిగిందని రాష్ట్ర మంత్రి, పార్టీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాల ద్వారా వారికి లబ్ధి చేకూర్చారని, జీవన ప్రమాణాలు మెరుగయ్యేందుకు తోడ్పాటునందించారని తెలిపారు. 68వ వార్డు మిందిలోని గుడివాడ అప్పన్న కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన నాయీబ్రాహ్మణుల సేవాసంఘం సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడారు. నాయీబ్రాహ్మణుల తోకలు కత్తిరిస్తారని చంద్రబాబు వారిని అవమానపరిచిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ, సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయీబ్రాహ్మణులను తన సొంత కుటుంబంలా అక్కున చేర్చుకున్నారన్నారు. రాజకీయంగాను ప్రాధాన్యం కల్పిస్తారన్నారు. అడవివరం కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల ఎదుగుదలకు గుడివాడ కుటుంబం ఎంతో సహకరించిందన్నారు. ఎమ్మెల్యేగా అమర్‌నాథ్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజాన రామారావు, వడ్లపూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి..



వైఎస్సార్ సీపీలో చేరిన 72వ వార్డు జనసేన నాయకులు, కార్యకర్తలు

భారీగా చేరిన నాయకులు, కార్యకర్తలు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 72వ వార్డు చినగంట్యాడకు చెందిన కంఠంరెడ్డి మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ వారికి కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సిరసపల్లి శ్రీనివాస్, కొసిరెడ్డి గణేష్, కరణం శివాజీ, పచ్చికోరి రాము, పల్లా దుర్గాప్రసాద్, ఎస్.మహేష్, సిరసపల్లి వరహాలు, సీరం పాండురంగ, సీరం కరణం నాని, కనకరాజు కరణం, గోవిందు, కరణం అప్పలరాజు, వానపల్లి సత్తి, వి. ఆనంద్ తదితరులున్నారు. మిందిలోని మంత్రి నివాసంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్ రాజాన రామారావు, డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి తదితరులు పాల్గొన్నారు.

యువత చేరిక

జీవీఎంసీ 67వ వార్డు నుంచి జనసేనకు చెందిన పలువురు మహిళలు, గంగవరానికి చెందిన పలువురు యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. చట్టివానిపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం ఆధ్వర్యంలో మంత్రి, గాజువాక వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. అమర్‌నాథ్ వారికి కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు.



వైఎస్సార్ సీపీలో చేరిన గంగవరం యువకులు



వైఎస్సార్ సీపీలో చేరిన 67వ వార్డు మహిళలు

ప్రచార పర్వం





గాజువాక వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించాలని కోరుతూ అక్కిరెడ్డిపాలెంలోని సింగపూర్ కాలనీలో ప్రచారం చేస్తున్న 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, పార్టీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ - అక్కిరెడ్డిపాలెం



79వ వార్డు గళ్లవానిపాలెం, ఇస్పాత్‌నగర్, షిర్డీసాయి నగర్‌లో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు, జేసీఎస్ కో-ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న అమర్‌నాథ్ శ్రీమతి హిమగౌరి - అగనంపూడి



85వ వార్డు అగనంపూడి సాయినగర్ కాలనీలో వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని అభ్యర్థిస్తూ సచివాలయ కన్వీనర్లు గెద్దాడ సత్యవతి, రత్నం, అప్పలరాజు, కరణం సంతోష్ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి - అగనంపూడి



64వ వార్డు దిబ్బపాలెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ధర్మాల శ్రీను - పెదగంట్యాడ



76వ వార్డులో మంత్రి శంకరనారాయణ, కులుకూరి మంగరాజు, రంబ నారాయణమూర్తితో కలసి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి దొడ్డి రమణ - పెదగంట్యాడ



86వ వార్డు కాశీపాలెంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అమర్‌నాథ్ శ్రీమతి హిమగౌరి - కూర్మన్నపాలెం



స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని ట్రైవీక్లీ మార్కెట్‌లో 78వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి రావాడ శివ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న నాయకులు - ఉక్కునగరం



75వ వార్డు సీతానగరం, పెదకోరాడ, నెల్లిముక్కు, మంగళవీధి ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్ కొయ్య భారతి - పెదగంట్యాడ



87వ వార్డు శ్రీరామ్‌నగర్‌లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి మద్దతుగా ప్రచారం చేస్తున్న వార్డు మహిళా నాయకురాలు కోమటి రమాదేవి తదితరులు - కూర్మన్నపాలెం



72వ వార్డులో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ప్రచారం నిర్వహించారు. సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. - గాజువాక

న్యాయమూర్తి ప్రేమలతకు సత్కారం



న్యాయమూర్తి ప్రేమలతను సత్కరిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

గాజువాక : గాజువాక కోర్టు నుంచి విజయనగరం జిల్లా చీపురుపల్లి కోర్టుకు బదిలీ అయిన జూనియర్ సివిల్ జడ్జి వై.ప్రేమలతను గాజువాక బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కోర్టు కాంప్లెక్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. కేసుల పరిష్కారంలో ఆమె కృషిని న్యాయవాదులు కొనియాడారు. కార్యక్రమంలో 13వ అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు, న్యాయమూర్తులు ఇ.రాజేంద్రబాబు, వి.పావని, అసోసియేషన్ ప్రతినిధులు బి.ప్రభాకరరావు, టి.పుల్లయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

గాజువాక : గాజువాక నియోజకవర్గం నుంచి బరిలోకి దిగనున్న వివిధ పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.లక్ష్మారెడ్డి మంగళవారం గుర్తులను కేటాయించారు. ఈ మేరకు ఆయా అభ్యర్థులకు తమ గుర్తులకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రికార్డుల నిర్వహణలో కచ్చితత్వాన్ని పాటించాలని, ఖర్చులపై నగరంలో బుధవారం నిర్వహించనున్న సమీక్షకు హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి



కల్లు గీత కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్ సతీమణి హిమగౌరి

పెదగంట్యాడ: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉందని గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సతీమణి హిమగౌరి అన్నారు. 76వ వార్డు నడుపూరులోని ఉక్కు కళావేదికలో వైఎస్సార్‌సీపీ 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత కార్మికులు తమ సమస్యలను తెలియజేశారు. నియోజకవర్గంలోని 16 గ్రామాల్లో 1600 కల్లు గీత కార్మిక కుటుంబాలు ఉన్నాయని, అయితే పరిశ్రమలు ఎక్కువగా రావడంతో తామంతా ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గుడివాడ అమర్‌నాథ్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. సమావేశంలో మంత్రి శంకరనారాయణ, రంబ నారాయణమూర్తి, చిక్కా సత్యనారాయణ, తాటికొండ జగదీష్, పీత సన్యాసిరావు, సమ్మంగి అప్పలకొండ, అండిబోయిన రామునాయుడు, మేడిశెట్టి పైడిరాజు, అండిబోయిన నాగరాజు, పూతి వెంకటరమణ, సమ్మంగి అప్పలమూర్తి తదితరులు పాల్గొన్నారు.